వధూ వరులకు జాతక పొంతన,
వ్యాపార సంస్థలకు కలిసొచ్చే పేర్లు,
శుభముహూర్తాలు
మరియు
మీ సమస్యలకు జాతక రీత్యా
పరిష్కారాల కొఱకు
సంప్రదించండి.

**సెల్: +91 9000145506**

Sponsors/Clients can send their Payments to my Bank Account

**CHANDIKA SAMBASIVA RAO**
ICICI Bank, S.R. Nagar Branch, Hyderabad.
Account Number: 007501520496
IFS Code: ICIC0000075

# జీవిత రహస్యం

## Life Secret


జ్యోతిషరత్న
**చండిక సాంబశివరావు**
M.A. Litt., M.A. Astrology



NIYA AND NIHAL PUBLICATIONS

# జీవిత రహస్యం

## Life Secret

జ్యోతిషరత్న

**చండిక సాంబశివరావు**

M.A. Litt., M.A. Astrology

**నియా అండ్ నిహాల్ పబ్లికేషన్స్**

ఉండవల్లి సెంటర్, తాడేపల్లి మండలం,

గుంటూరు – 522 501

సెల్ నెం. : + 91 9000145506

*******

**మంచి ఆలోచనలు చేసేవారికి**

**అన్నీ శుభాలే జరుగుతాయి**

*******

ముద్రణ : మామిడి కృష్ణ, హైదరాబాద్.

# జీవిత రహస్యం

ఇది నా స్వీయ పరిశోధన. రోజులు, వారాలు నెలలు గాక సంవత్సరాల తరబడి వ్యక్తుల మీద, సంఘటనల మీద, పరిస్థితుల మీద, పర్యవసనాల మీద ఇంకా మనుషులందరి అనుభవంలోకి వచ్చే సానుకూల, ప్రతికూల సమస్త భావోద్వేగాల మీద కాలము వయస్సు పరిసరాల కారణంగా వచ్చే మార్పుల మీద, సమస్త మానవ సంబంధాల మీద, కర్మ సిద్ధాంతం మీద, జ్యోతిషం మీద.....ఇలా ఒక్కటేమిటి? ఇక్కడ ఏకరువు పెట్టటానికి సాధ్యంకాని అనేక విషయాలను సమగ్రంగా అధ్యయనంచేసి, మరీ లోతుగా అవసరంలేని వాటిమీద విహంగ వీక్షణం చేసి, మానవ జీవితాలకు సంబంధించిన కొన్ని విషయాలు మీముందు ఉంచదలచాను.

నేను ఏమి చెప్పినా అది నేను ఆచరించాకే నల్గురికీ చెప్పటం ప్రారంభిస్తున్నాను. అంతేగాక ఆ విధంగా ఆచరించటం వలన మేలు జరుగుతుందని నేను అనుభూతి చెందాక మాత్రమే నా స్వీయ అనుభావాన్ని నమ్మకంగా చెబుతున్నాను. మనం రాసుకునేవి, చదువుకునేవి, నేర్చుకునేవి తప్పులయినప్పుడు కొత్త ఆలోచనలు ఎలా వస్తాయి? నిరంతరం నేర్చుకోవటం ద్వారా మనం మన ఆలోచనలను భావాలను పునర్నిర్మించుకోవలసిన అవసరం ఉంది. గత జన్మలు, పునర్జన్మలు, దేవుడు, దయ్యం, ఇలాంటి ఋజువు ఇవ్వలేని అంశాలను నేను ప్రస్తావించను.





అంటే నా నమ్మకాలను ఊహలను ప్రామాణికంగా చూపించ దలచుకోలేదు. మానవ జీవితంలో ప్రకృతి ఉపద్రవాలకు, ఆకస్మిక ప్రమాదాలకు, ఆత్మీయుల మరణాలకు తప్ప ఎటువంటి దు:ఖాలకు భయాలకు తావులేదు. అందరూ ఆనందంగా ఉండవచ్చును. దీనికి తెలియవలసింది, అందరూ తెలుసుకోవలసింది మానవ జీవితాలకు సంబంధించిన కీలక రహస్యమే. ఈ రహస్యం చెప్పటానికి ముందు దీనికి నేను చేసిన కసరత్తు గురించి చెప్పటం నా బాధ్యత కాబట్టి ఇప్పటివరకూ కొంత వివరణ ఇచ్చాను.

అనంతమైన ఈ విశ్వంలో కొన్ని లక్షల జీవ రాశులు, వృక్ష జాతులు, పశు పక్ష్యాదులు, క్రిమికీటకాలు, నదీ నదాలు, రాయి రప్పలున్నట్లే పరిణామక్రమంలో రూపాంతరం చెందిన ఈనాటి మనిషి ఉన్నాడు. వాటికన్నా మనిషి ఏ విధంగాను గొప్పవాడు కాదు. కాని మన పరిభాషలో అదృష్టవంతుడని చెప్పాలి. ఎందుకంటే మనిషికి సృష్టిలో మరే ఇతర జీవ రాశికిలేని బుద్ధి ఉంది. తత్కారణంగా తన భద్రతకోసం ఎన్నో సౌకర్యాలు ఏర్పాటు చేసుకున్నాడు. ముఖ్యంగా ప్రాథమిక అవసరాలైన ఆహారం, నిద్ర, మైధునాలు మనుషులందరూ తీర్చుకోగల్గుతున్నారు.

***తన మేధస్సులో ప్రతికూల విషయాలకు చోటివ్వటం వలన ఇబ్బందులను కొనితెచ్చు కుంటున్నాడే గాని, ఈ విశ్వం అద్భుతమైన జీవితాన్ని మనిషికి ఇచ్చింది.*** ప్రతికూల విషయాలైన ఈర్ష్య, అసూయ, అహంకారం, దర్పం, క్రోధం, చపలత్వం, కపటం లాంటి విషయాలకు చోటివ్వటం వలన తాను నిమిత్తమాత్రుడినని, ఈ విశ్వంలో తాను ఒక పిపీలికం లాంటివాడిననే విషయం మరచిపోయి తాను చాలా శక్తిమంతుడినని విర్రవీగుతున్నాడు. అందువలనే తొలి నాళ్లలో మానవుడు దేవతలను జయించినట్లు కథలు రాసుకున్నాడు. తర్వాతి కాలంలో మానవుడే మహనీయుడని పాట రాసుకున్నాడు. ఇప్పుడు లేటెస్టుగా " సైన్సు " అంటున్నాడు.

నేను తెలుసుకున్న అసలు విషయం ఏమంటే మనకు గాలి, నీరు, ఆహారం ఈ విశ్వం ఇచ్చింది. జామ, మామిడి, సపోట, దానిమ్మ, నేరేడు లాంటి ఫల వృక్షాలను; మల్లె, సంపంగె, సన్నజాజి, మందార, కనకాంబరం లాంటి పుష్ప జాతులను ఏ విధంగా ఇచ్చిందో అదే విధంగా ఎడిసన్ ద్వారా బల్బు, మార్కొని ద్వారా రేడియో, రైటు సోదరుల ద్వారా విమానం, గ్రహంబెల్ ద్వారా టెలిఫోన్ "విశ్వమే" అందించింది. మనందరం ఈ విశ్వంలో అంతర్భాగమే.



జీవిత రహస్యం

ఇప్పటికి ఈ భూమ్మీద లక్షల కోట్ల మనషులు జీవించి మరణించారు. వారు ఇక్కడ కొంత కాలం ఉన్నారనే ఆనవాళ్లు కూడా లేవు. మనకు భూమి ఒక మజిలీ మాత్రమే. ఎక్కడినుండి వస్తున్నాం, ఎక్కడికి వెళ్తున్నాం అనే చిక్కు ప్రశ్నల గురించి మనకు వద్దు.

అందరూ సంతోషించవలసిన మానవ జీవిత రహస్యం ఏమంటే, ఎన్ని కోట్లమంది ఎక్కడ ఏ దేశంలో జన్మించినా వారందరికీఎవరికి వారికే ఒక ప్రత్యేక జీవితం ముందే నిర్ణయించబడి ఉంటుంది. కాబట్టి ఎవరి గురించి ఎవరూ ఆందోళన చెందనవసరం లేదు. పోల్చుకోనవసరం లేదు. భయపడనవసరం లేదు. పిల్లలను పెంచే తల్లి దండ్రులు కూడా వారిని తీర్చి దిద్దుతామని భ్రాంతికి గురికానవసరం లేదు. అయితే చెట్టుకు పాదు చేసి, నీరు పోసి, ఎరువు వేసి, చుట్టూ కంచె వేసి ఏ విధంగా రక్షణ కల్పిస్తామో, తమ తమ పిల్లలకు ఆ విధంగా తమ వంతు బాధ్యత నిర్వర్తించగల్గితే చాలు.

అదే విధంగా మీరు యువతీ యవకులైతే కచ్చితంగా మీకంటూ ఒక ప్రత్యేక జీవితం ఉంది. కొందరు మీకు పరిచయమై మీకు ఎంతో తోడ్పాటు అందించి మీ జీవితం నుండి నిష్క్రమిస్తారు.

మరికొంత మంది మీ నుండి సేవలు పొంది కనుమరుగవుతారు. ఇవన్నీ సహజ పరిణామాలే. ఏ విధంగా ఒక చెట్టు దానికి సంబంధించిన ఋతువులో పుష్పించి, కాయలు కాస్తుందో నిర్దుష్టకాలంలో విద్య, ఉద్యోగం, వ్యాపారం, వివాహం షడ్రుచులతో కూడిన జీవితం యువతకు సిద్ధంగా ఉంది.

*****

ఇప్పుడు అందరూ విరివిగా వాడుతున్న ఒక పదం వైఫల్యం గురించి మాట్లాడుకుందాం.

ప్రపంచంలోని అన్ని భాషలలో అనేక మంది రచయితలు ఈ వైఫల్యం అనే మాటను పట్టుకుని లక్షలాది పుస్తకాలు రాసారు. అన్ని నగరాలలోనూ వ్యక్తిత్వ వికాసం పేరుతో శిక్షణాశిబిరాలు నిర్వహిస్తున్నారు.

అనేక మంది ఔత్సాహికులు ఈ వృత్తిని ఉపాధిగా ఎంచుకుంటున్నారు. ఇది కాలంతో వచ్చిన మార్పు. ఒకప్పుడు ప్రతి ఊరిలోనూ గురు అంశ ఉన్నవారు కొందరుండేవారు. ఎవరైనా నిరుత్సాహంగా కనిపిస్తే వారే వెన్నుతట్టి నాలుగు ప్రోత్సాహక మాటలు చెప్పేవారు. ఆ పని వారు ఆనాటి సమాజంలో ఎటువంటి ప్రతిఫలం ఆశించకుండా స్వఛ్ఛందంగా చేసేవారు.





నిజానికి వైఫల్యం అనేది ఎవరి జీవితంలోనూ ఉండదు. మీకు ఎదురయ్యే ప్రతి అనుభవం, ప్రతి సంఘటన అవసరమైనవే ఉంటాయి. ఒక నిర్ణీత కాలంలో సూర్యోదయ, సూర్యాస్తమయాలు ఏ విధంగా జరుగుతాయో, అదే విధంగా ప్రతీ వక్తికీ వారికి ఉద్దేశింపబడిన సంఘటనలు, అనుభవాలు మాత్రమే ఎదురవుతాయి. వాటిని మనం స్వీకరించాలి, ఆమోదించాలి. అంతేగాక ఆయా సంఘటనల వలన మీరెంతో నేర్చుకున్నారని తర్వాత కాలంలో మీరు కశ్ఛితంగా గ్రహిస్తారు. అందువలన వైఫల్యం అనే పదం మీ మనస్సు నుండి తొలగించండి.

*****

ఏదైనా సిద్ధాంతం పేరు చెబితే వినేవాళ్ల చదివేవాళ్ల రాద్ధాంతం చేస్తారు. అందుకని నేను మామూలు జన భాషలో కొన్ని విషయాలు చెబుతాను. మనం ఆటవిక దశనుండి నాగరిక సమాజంగా ఏర్పడ్డాము. మనందరం ఒక సంఘం కాబట్టి సంఘటితంగా కొన్ని సాంఘీక కట్టుబాట్లు ఏర్పరుచుకున్నాము. ఈ కట్టుబాట్లు అనేవి లేకుంటే విచ్చలవిడితనం పెరిగి అందరూ ఇబ్బందిపడతారు. అదే విధంగా ఎదుటి వాడికి మంచి చేస్తే నీకు మంచి లభిస్తుందనే నిబద్ధతను పరిచయం చేయటం జరిగింది. అంతేకదా మరి. ఎవరినైనా కొడితే వాడు తిరిగి కొడతాడు. ఎవరినైనా తిడితే వాడు తిడతాడు. నాలుగు

ప్రియమైన మాటలు మాట్లాడితే, ఎదుటి వ్యక్తి కూడా ఆ విధంగానే మాట్లాడుతాడు. ఈ విధంగా సామాజిక జీవనంలో ఒకరిపట్ల ఒకరు సానుకూల దృక్పథంతో వ్యవహరించవలసిన ఆవశ్యకత కూడా ఒక కట్టుబాటే. దీనికి వ్యతిరేకంగా నడుచుకుంటే వెంటనే దాని ఫలితం అనుభవిస్తారు. అంటే మంచి చేస్తే మంచి, చెడు చేస్తే చెడు ఫలితం ఉంటుందని చెప్పటమే. ఇదే కర్మ సిద్ధాంతం. ఇందులో నమ్మకపోవడానికి ఏముంటుంది? మూఢ నమ్మకమెలా అవుతుంది. సరే జన్మజన్మలకూ ఈ సూత్రాన్ని ఆపాదించి సంచిత కర్మ, ప్రారబ్ధకర్మ, ఆగామికర్మ అని విస్తృతమైన అధ్యయనం చేసి మన పూర్వీకులు మనకు అందించిన కర్మ సిద్ధాంతం గురించి ఇక్కడ నేను ప్రస్తావించను. అయితే కర్మ సిద్ధాంత పరిచయం, శుభారంభం పేరుతో నేను ఒక పుస్తకం రాసి నా వెబ్‌సైట్ www.chandikaworld.com లో ఉంచాను. ఆసక్తి ఉన్న వారు డౌన్‌లోడ్ చేసుకొని చదువ వచ్చును. ఇదిలా ఉంచితే వర్తమానంలో మంచి చేయడం, ఏ వ్యక్తికీ చెడు చేయకుండా ఉండటం అనివార్యమైన ఒక సాంఘీక కట్టుబాటు. ***అంటే సమాజంలో మన ప్రవర్తన మన జీవితాన్ని ప్రభావితం చేస్తుందని చెప్పటమే నా ఉద్దేశం. అంటే ఒక పని చేసేముందు దాని పర్యవసనాలకు సిద్ధపడి ఉండాలి.***

*****





ఇప్పుడు జ్యోతిషం గురించి మాట్లాడుకుందాం. ఇది విశ్వసించదగిన శాస్త్రమే. ఫలితాలు చెప్పే జ్యోతిష్కుల ప్రతిభా పాండిత్యాలలో భిన్నాభి ప్రాయాలుండవచ్చునేమోగాని జ్యోతిష శాస్త్రాన్ని తప్పు పట్టకూడదు. ఇది సత్యమైనదే. ప్రారంభంలో ఈ పుస్తకంలో చెప్పినట్లు నా వ్యక్తిగత అభిప్రాయాలు, నమ్మకాలు వెల్లడించటం లేదు. నేను అనుభవించి పలువిధాలు గాధృవపరుచుకొని ఆ పిమ్మట మాత్రమే మీకు చెబుతున్నాను. జ్యోతిషం నేర్చుకునే తొలినాళ్లలో జ్యోతిష శాస్త్రం నిజమేనా అని పలు విధాలుగా పరీక్షించాను. ఈ రోజుకు కూడా పూర్తిగా పాత సూత్రాల ఆధారంగా ఫలితాలు చెప్పే సాహసం చేయను. హేతు వాదానికి, తర్కానికి, వర్తమాన కాలానికి లోబడి నన్ను సంప్రదించిన జాతకులకు మంచి ఫలితాలు చెప్పటానికే మొగ్గుజూపుతాను. నా జాతక పరిశీలనా విధానం ఈ కాలానికి తగినట్లు ఉంటుంది. నాకు మూడున్నర దశాబ్ధాల జ్యోతిష అనుభంఉంది. జ్యోతిషంలో పోస్టు గ్రాడ్యుయేషన్ చేసాను. జాతక చక్రం విశ్లేషిస్తూ వ్యాసాలు రాసాను.

నేను ఏమి చెబితే అది జరగడం ఈ విశ్వం నాకు ఇచ్చిన కానుక. ఒక మనిషి జన్మించినప్పుడు ఉన్న గ్రహస్థితిని బట్టి ఆ జాతకుడు ఏ విధమైన వ్యక్తిత్వాన్ని కలిగి ఉన్నాడు? ఎలాంటి మానసిక ప్రవృత్తి కలిగి ఉన్నాడు ఇత్యాది విషయాలతో పాటు వివిధ దశ

అంతర్దశలను బట్టి ఆ వ్యక్తి జీవితంలో మంచి చెడులను అంచనా వేయవచ్చును. ఏది ఏమైనా పుట్టుకతోనే ఒక స్క్రిప్టుతో పుడతాడు అనేది యదార్థం. ఒక్కొక్క మనిషి మెదడు ఒక నిర్దిష్టమైన సాఫ్ట్‌వేర్ కలిగి ఉంటుంది. అతని భావాలు, ఆలోచనల పరిధి అతని సాఫ్ట్‌వేర్‌కు లోబడి ఉంటుంది. ఇది జాతక చక్రం ద్వారా ఎంతవరకు తెలియాలో అంతవరకు మాత్రమే తెలుసుకునే వీలుటుంది. అంటే ఇది కూడా నిర్దుష్టమైన సంఘటనల సమాహారం పరిదిలోకే వస్తుంది. అంటే ఆ విధంగా జ్యోతిష్యునితో సమావేశం అతని భవిష్యత్తులో జరగబోయే పరిణామానికి ఒక కారణం గావచ్చును. మనిషి జీవితం (డెస్టినీ) విధి లిఖితం ప్రకారం ఉంటుందా? లేక తన జీవితాన్ని తనకు నచ్చిన విధంగా మలుచుకునే వీలుందా అనేది ఎప్పటినుండో ఉన్న ప్రశ్న. అయితే దీనికి నా సమాధానం ఏమంటే, తన జీవితం తనకు నచ్చిన విధంగా మలుచుకోవాలని బుద్ధితో యోచన చేస్తే, అది ముందే నిర్ణయింపబడిన విధి లేదా జాతక ఫలితం కాదని చెప్పే సాక్ష్యం ఏమీ మనకు దొరకదు. కాబట్టి ఈ తర్కం జోలికి వెళ్లకుండా, తనకున్న విచక్షణా స్వాతంత్ర్యాన్ని ఉపయోగించి మనిషి మంచిని మాత్రమే చేయటం వలన అతను సత్ఫలితాలను మాత్రమే పొందుతాడు అని నేను ఘంటాపథంగా చెప్పగలను.

*****





ఇలా చెప్పుకుంటూ వెళితే ఎంత మాట్లాడినా అంతం ఉండదు. ఇప్పుడు ఖశ్చితంగా నేను నిర్ధారిస్తున్న విషయాలు ఒకసారి వివరిస్తాను.

ఈ భూమ్మీద జన్మించిన ఏ వ్యక్తీ ఏ విషయంలోనూ నిరాశ పడవలసిన పని లేదు. అదైర్యపడవలసినపనిలేదు. ప్రారంభంలోనే చెప్పినట్లు ప్రకృతి ఉపద్రవాలకు, ఆకస్మిక ప్రమాదాలకు, ఆత్మీయుల మరణాలకు తప్ప ఎటువంటి దు:ఖాలకు, భయాలకు తావులేదు. కాలానుగుణంగా కావలసినవన్నీ ఈ విశ్వం ఎప్పటికప్పుడు సమకూరుస్తూనే ఉంటుంది. *మీరు చేయవలసిందల్లా మనస్సులో ప్రతికూల భావాలకు చోటివ్వకుండా ఎప్పటికప్పుడు జాగ్రత్త పడాలి.* సత్వ, రజో, తయో గుణాలు సమ్మిళితమైన ఈ లోకంలో కేవలం సానుకూల ఆలోచనలు మాత్రమే వచ్చే అవకాశం ఏ వ్యక్తికీ లేదు. అందువలన మీకు ఏ రకమైన ఆలోచనలు వస్తున్నాయో నిరంతరం గమనిస్తూనే ఉండాలి. వచ్చే ఆలోచనలు ఆపటం మీ చేతిలో లేదు గావున మీకు మీరే మనస్సుపై నిరంతరం నిఘావేసే సి.సి. టివి గా మారాలి. అప్పుడు మీ బుద్ధిని ఉపయోగించి రాగల పరిణామాలు యోచించి, సవ్యమైన ఆలోచనలు ఉపయోగించుకుని మిగిలినవి వదిలేయండి. సాధరణంగా ఇతరుల మీద ఆదిపత్యం చేయాలనుకోవటం ఈర్ష్య పడటం, తరతమ భేదం లేకుండా అహంకారం చూపించటం, అతిగా

ఆశపడటం, బడాయి మాటలు చెప్పటం, గొప్పలు నటించటం లాంటి లక్షణాలు ఉన్నవారంతా వారు ఏ రంగంలో ఉన్నా అవస్థలు పడుతూనే ఉంటారు.

యువతీ యువకులైతే వెనకా ముందూ చూసుకోకుండా మనసు పారేసుకుని అవస్థలు పడుతుంటారు. ప్రతికూల భావజాలంలో పడకుండా ఉంటే ఎవరి జీవితమైనా బాగానే ఉంటుంది.

*****

*ఈ పుస్తకం చదువుతున్న వారంతా సంతోషంగా ఉండటానికి నేను చెప్పగల కీలక రహస్యం ఏమంటే....*

*మనం ఈ భూమ్మీద పుట్టటమే ఒక మహా యోగం. మనందరికీ ఎవరి విస్తరి వారికి పదార్థాలతో సిద్ధంగా ఉంది. అదే విధంగా మనం ఎప్పుడు ఏ పని చేయాలో ఈ విశ్వం ఎప్పుడో నిర్ణయించింది. మనం చేసే పనికంటే గొప్ప పని లేదని విశ్వసించి, మనకు కేటాయింపబడిన పని సక్రమంగా చేయాలే గాని ఇతరులపని ఆదాయాలతో పోల్చుకోగూడదు. విధి అనేది ఉంది. అది మార్చటం మన చేతుల్లోనే ఉందని పెద్ద పెద్ద మాటలు చెప్పే సాహసం చేయను గాని, అన్ని వేళలా, అన్ని చోట్ల తర్కాన్ని*





*ఆశ్రయించ కుండా మీకున్న విచక్షణా స్వాతంత్ర్యాన్ని ఉపయోగించి, మంచిని మాత్రమే చేయటం వలన మీరు సత్ఫలితాలను పొందుతారని ఘంటాపథంగా చెబుతున్నాను. అప్పుడు జీవితం విధి లిఖితమా, స్వయం నిర్మితమా అనే మీమాంసల మధ్య సరిహద్దు గీత చెరిపేసి రెండింటినీ ఏకం చేసి మీరు ఒక సరికొత్త జీవన అధ్యాయానికి తెర తీయగలరు.*

**మీ సమస్యలకు జాతక రీత్యా పరిష్కారాల కొఱకు సంప్రదించండి.**

**సెల్ : +91 9000145506**

# శ్రీ మంగళ చండికా స్తోత్రం

రక్ష రక్ష జగన్మాత: దేవి మంగళ చండికే ।
హారికే విపదాం హర్ష మంగళ కారికే ॥

హర్ష మంగళ దక్షేచ హర్ష మంగళ దాయికే ।
శుభే మంగళ దక్షేచ శుభే మంగళ చండికే ॥

మంగళ మంగళ దక్షేచ సర్వ మంగళ మాంగల్యే ।
సదా మంగళదే దేవీ సర్వేషాం మంగళాలయే ॥

పూజ్యే మంగళ వారేచ మంగళాభిష్ట దేవతే ।
పూజ్యే మంగళ భూపస్య మను వంశస్య సంతతిం ॥

మంగలాధిష్టితా దేవీ మంగళానాంచ మంగళే ।
సంసార మంగళాధారే మోక్ష మంగళదాయినీ ॥

సారేచ మంగళాధారే పారేచ సర్వ కర్మణా ।
ప్రతి మంగళ వారేచ పూజ్య మంగళ దే, శుభే ॥

ఇతి శ్రీ మంగళ చండికా స్తోత్రం సంపూర్ణమ్.



ఈ మంగళ చండికా స్తోత్రం చాలా మహిమాన్వితమైనది. ఏ ఇంట ధనమునకు తరచు ఇబ్బందులకు గురవుతున్నా, వ్యాపార లావాదేవీలు సరిగా లేకపోయినా, కుటుంబంలో తరచు సమస్యలు, అరిష్టములు, వాద, ప్రతివాదములు, తగవులు, కోర్టు వ్యవహారములు ఏర్పడుచున్న ఎడల ఈ స్తోత్రం నిత్యం పారాయణం చేయుట వలన అన్ని సమస్యలు తొలగిపోవును మరియు వాస్తు దోషములు, భూమి, ఇండ్లు, వ్యవహారములు, వివాహము విషయములలో ఆటంకములు, ఆలశ్యములను కూడా నివారించి సకల సంతోషాలను కలిగించే స్తోత్రం – ఈ మంగళ చండికా స్తోత్రం. మరియు ఫ్యాక్టరీలు, వ్యాపార సంస్థల యందు కూడా పారాయణం చేయవచ్చును. ఈ స్తోత్రాన్ని స్త్రీలు, పురుషులు అందరూ పారాయణం చేయవచ్చును.

ఈ మంగళ చండికా స్తోత్రాన్ని అనేక మంది పారాయణం చేస్తూ మంచి ఫలితాలను పొందుచున్నారు. వారికి ఎటువంటి సమస్యలు ఎదురైనా ఈ స్తోత్ర పారాయణం వలన తమ తమ సమస్యలు తొలగిపోవుచున్నట్లు రూఢిగా చెప్పుచున్నారు. అత్యంత శీఘ్ర ఫలితాలు పొందగోరు వారు 3 మంగళ వారములు కందులు, ఎర్రని గుడ్డ (కొత్తది), ఎర్ర రంగు గల పండ్లు వగైరాలు దానం చేస్తూ ఉదయం, రాత్రి వేళలో పై స్తోత్రాన్ని పారాయణం చేసిన యెడల శీఘ్ర ఫలితాలను తప్పక పొందగలరు.



*With best compliments from :*

## CHANDIKA CONSTRUCTIONS

HYDERABAD

# CHANDIKA WORLD YouTube CHANNEL

## చండిక వరల్డ్ యూట్యూబ్ చానల్

మానవ జీవిత రహస్యం వీడియోగా రూపొందించి చండిక వరల్డ్ యూట్యూబ్ చానల్‌లో ఉంచటం జరిగింది. దీనితో పాటు మీకు ఉపయోగపడే పలు వీడియోలు ఉన్నాయి. ఆసక్తి గలవారు వీటిని చూడవచ్చును.

నా విద్యార్హతలు, అనుభవం, నేపథ్యం తదితర సంపూర్ణ వివరాల గురించి తెలుసుకోదలచినవారు www.chandikaworld.com పరిశీలించవచ్చును.

హైదరాబాదు
01-10-2019

ఇట్లు
**చండిక సాంబశివరావు**